www.nagaranijam.com

RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 209 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 19 ఆదివారం,అక్టోబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 209 | Rangareddy | Editor : Yela.Purushotham | 19 Sunday,October,2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# తూప్రాన్ లో 42% బీసీ రిజర్వేషన్ కోసం స్వచ్ఛంద బంద్

**అఖిల పక్షాల పిలుపుతో రహదారులు నిర్మానుష్యం**



మెదక్ బ్యూరో: తూప్రాన్, అక్టోబర్ 18 :బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే డిమాండ్‌తో తూప్రాన్‌లో అఖిల పక్షం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ జరిగింది. రహదారులు నిర్మానుషంగా మారగా, ఆర్టీసీ బస్సులు, వాహనాలు రహదారులపై కనిపించలేదు. అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, సబ్బండ వర్గాలు బంద్‌కు మద్దతు ప్రకటించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివానందం, యాదగిరి పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అత్యవసర సేవలు మినహా అన్ని వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు బాల్‌రాజు గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యదర్శి వెంకటోల్ల శివ గౌడ్,గౌడ జన హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపురం బాలరాజు గౌడ్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సామల అశోక్, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు బి ముత్యాల గౌడ్, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిన్నింగ్ మల్లికార్జున్ గౌడ్, తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సత్యలింగం,చంద కృష్ణ ముదిరాజు, గయిటి బాలయ్య, షరీఫ్, నాచారం శ్రీనివాస్ గౌడ్, మన్నె శ్రీనివాస్ రావు, బీసీ నాయకులు బాయికాడి అంజి, సరాఫ్ సతీష్ చారి, కోరబోయిన ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నగరనిజం జిల్లా అనుబంధం

# బిసి జేఏసి రాష్ట్ర బంద్ విజయవంతం

**అన్ని వర్గాలకు అభినందనలు తెలిపిన బిసి జేఏసి చైర్మన్,ఎంపి ఆర్ కృష్ణయ్య**



హైదరాబాద్ అక్టోబర్ 18 (నగరనిజం) : బీసీ జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ ప్రశాతంగా ముగిసింది. ఈ మేరకు బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య బైక్ పై, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ గంగిరెద్దులతో వినూత్న నిరసన తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ... బంధు సంపూర్ణ విజయవంతంగా ముగిసిందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామ, జిల్లాలలో బంద్ ప్రశాంతంగా ముగిసిందన్నారు. బిసి బంద్ కు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్స్, కాలేజ్ లు, ఆర్టీసీ ఉద్యోగులు,135 కుల సంఘాలు, ప్రతి ఒక్కరూ బిసి బంద్ లో పాల్గొన్నారు. బీసీలకు వాటా దక్కాలని, న్యాయం చేయాలని బలమైన సంకేతాలు ఇచ్చారు. బిసిల ఆకాంక్షల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరావాలి. ప్రజలకు, వ్యాపారస్తులకు ఇబ్బందులు కలిగినవి వారికి కృతజ్ఞతలు పేర్కొన్నారు. 76 సంవత్సరాల నుండి తమ వాటాలో మోసం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొట్లాడితే స్థానికంగా మా కోట మేము సాదించుకుంటాము. భవిష్యత్ లో ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్న బిసి జాక్ నిర్ణయం తీసుకొని ప్రకటిస్తాము. తెలంగాణ ఉద్యమం లాగా, సాగర హారమ్, మిలియన్ మార్చ్ లాంటి కార్యకమాలు తీసుకొని తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. చట్ట సభలలో తమ రిజర్వేషన్లు సాధించేవరకు, తెగించి పోరాడుతా మని తేల్చి చెప్పారు. ఈ రోజు జరిగిన బిసిల బంధు చరిత్రలో నిలుస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని, కో చైర్మన్ దాసు సురేష్, బీసీ జేఏసీ మీడియా కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ సంఘం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రామకోటి,లతో పాటు వివిధ సంఘాల బీసీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ లేకపోవడంతో రిజర్వేషన్లు అమలు కావడంలేదు

**బిసి రిజర్వేషన్లు అమలు కావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలోనే చెప్పారు**

**బిజెపి ఎంపి ఈటెల రాజేందర్**




హైదరాబాద్ అక్టోబర్ 18(నగరనిజం న్యూస్ ): బిసి రిజర్వేషన్లు అమలు కావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలోనే చెప్పారని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ తెలిపారు. అన్నీ తెలిసి కూడా బిసిలను సిఎం రేవంత్ మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. 42% రిజర్వేషన్ల కోసం జూబ్లీ బస్ స్టేషన్ వద్ద ఎంపి ఈటెల రాజేందర్, బిజెపి శ్రేణులతో కలిసి తెలంగాణ బంద్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఈటెల మీడియాతో మాట్లాడారు. బిసిలు 52 శాతం ఉంటే 42 శాతమని కాకి లెక్కలు చెబుతున్నారని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు గుప్పించారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైన చర్చకు సిద్ధంగా ఉన్నామని, బిసిలు యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో ఉన్నారన్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ఆ కుటుంబాలకే అధికారం ఉంటుందని ఈటెల ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా ఒక్క బిసి సిఎం కాలేకపోయారని, బిజెపి నిజాయితీ ఎవరూ శంకించలేదని, స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లోనూ రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. తమిళనాడు రాష్ట్రం ఒక్కటే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బిసి కమిషన్ వేసినా నిజాయితీ లేకపోవడంతో అమలు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిసి పేరుతో కమిషన్లు వేసినా నిజాయితీ లేకపోవడంతో అమలు కావడంలేదన్నారు.

# ధరణీ మాత శివైక్యం పట్ల దేవేందర్ రెడ్డి దిగ్భ్రాంతి

**శంషాబాద్ ను ఆధ్యాత్మిక ప్రాంతంగా తీర్చిదిద్దిన ఘనత ధరణీ మాతకు దక్కుతుందన్న మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి**





రాజేంద్రనగర్, అక్టోబర్ 18(నగరనిజం ప్రతినిధి): ధర్మగిరి ఆలయ వ్యవస్థాపకురాలు ధరణీ మాత శివైక్యం పట్ల శంషాబాద్ లోని శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్ కరస్పాండెంట్, భారత్ వికాస్ పరిషత్ శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శంషాబాద్ ప్రాంతాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ధరణీ మాత ఎనలేని కృషి చేశారని దేవేందర్ రెడ్డి ప్రశంసించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం నాడు శివైక్యం చెందిన శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయ వ్యవస్థాపకురాలు ధరణీమాత శివైక్యం చెందారు. ఈ సందర్భంగా ధరణీ మాత ఆకస్మిక మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి.... ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శంషాబాద్ పరిధిలోని ధర్మగిరి రోడ్డులో ధర్మగిరి సాయిబాబా ఆలయాన్ని నిర్మించడం ద్వారా ఈ ప్రాంతానికి ఒక ఆధ్యాత్మిక గుర్తింపు తెచ్చిన గనుక ధరణీ మాతకు దక్కుతుందన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడానికి నిర్విరామంగా కృషిచేసిన ధరణీ మాత.... అనారోగ్యంతో మృత్యువాత పడడం అత్యంత బాధాకరమన్నారు. ధరణీ మాత పవిత్ర ఆత్మకు పరమ పద సోపాన ప్రాప్తి కలగాలని ఆ దేవుడిని వేడుకుంటున్నట్లు మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి ప్రకటించారు.

# వరంగల్‌లో బిసిల బంద్ విజయవంతం



వరంగల్ అక్టోబర్ 18 (నగరనిజం న్యూస్ ) బిసిలకు సంబంధించి 42శాతం రిజర్వేషన్స్ విషయం లో తెలంగాణా హైకోర్ట్ ఇచ్చిన స్టే కు వ్యతిరేకంగా బిసి సంఘాల జేఏసి ఇచ్చిన పిలుపుకు మద్దతుగా తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీ బందు పిలుపుకు మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో బీసీ బంద్ విజయవంతమైంది. ఈ బంద్ కార్యక్రమం లో బసవరాజ్ సారయ్య ఎమ్మెల్సీ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్, గుండె నరేందర్ , గోరింటల్ రాజు, బసవరాజ్ శ్రీమాన్, కరేట ప్రభాకర్, ఎల్ శీను, కే సదానందం, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ బందు కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేసినట్లు ఎమ్మెల్సీ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తెలిపారు.

# స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడికి భోగ శ్రావణి అభినందన



రాయికల్ అక్టోబర్ 18 (నగర నిజం ) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన మూగల మారుతి, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి శనివారం రాయికల్ లోని వారి స్వగృహంలో మారుతిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ,నారాయణ భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో బీసీ బంద్ గ్రాండ్ సక్సెస్

**బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్,సీపీఐ, బీఆర్ఎస్ పార్టీలతో పాటు వివిధ కుల సంఘాల నేతలు**

**శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా నుండి భారీ నిరసన ప్రదర్శన**

**దుకాణాలు మూసి వేయించి బంద్ పాటించిన రాజకీయపక్షాలు**

**ముందస్తుగా పాఠశాలలతో పాటు కళాశాలకు సెలవు ప్రకటించిన విద్యాసంస్థలు**








రాజేంద్రనగర్, అక్టోబర్ 18(నగరనిజం ప్రతినిధి):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు బీసీ బంద్ లో పాల్గొని విజయవంతం చేశాయి. మరోవైపు బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు ముందస్తుగానే సెలవు ప్రకటించాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ శనివారం నాడు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు వనంపల్లి జైపాల్ రెడ్డి,శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి, బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, ఆ పార్టీ జిల్లా నేత కొనమొల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మద్దిలేటి మాదిగ, మండల నేతలు కొత్తూరు రమేష్ మాదిగ, చిన్నగండు భాస్కర్ మాదిగ, నాయి బ్రాహ్మణ సంఘం శంషాబాద్ మండలం నేత సిద్దులు, శంషాబాద్ మండల్ రజక సంఘం నేత మెట్టు అశోక్, ముదిరాజ్ సంఘం నేతలు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్, మున్నూరు కాపు సంఘం శంషాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, యాదవ సంఘం నేత రమేష్ యాదవ్ తదితర నేతలు శంషాబాద్ బంద్ లో పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరిన నేతలు..... వ్యాపార సముదాయాలను మూసివేయించారు. మరోవైపు బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ ను పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండల వ్యాప్తంగా విద్యాసంస్థలన్నీ సెలవు ప్రకటించడంతో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలన్నీ మూతపడ్డాయి. జేఏసీ తలపెట్టిన బంద్ నేపథ్యంలో శంషాబాద్ లో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు తోపాటు శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీపీఐ రాష్ట్ర నేత పానుగంటి పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి గడ్డం శేఖర్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నేతలు మంచర్ల మోహన్ రావు, కొనమొల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత మద్దిలేటి మాదిగ.... జనాభా ప్రాతిపదికన బీసీలకు ఎట్టి పరిస్థితుల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాలని డిమాండ్ చేశారు. ఇందుకు అన్ని రాజకీయ పక్షాలు మద్దతు ప్రకటించాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

# కేతేపల్లిలో గుండెపోటుతో వ్యక్తి మృతి

**-మృతదేహంపై పూలమాలలతో నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



కొల్లాపూర్ అక్టోబర్ 18 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పానుగల్ మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,మాజీ వార్డు సభ్యుడు మౌలాలి తండ్రి బండపల్లి కృష్ణయ్య శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పానుగల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెబ్బేటి వీర సాగర్ వనపర్తి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు చంద్ర శేఖర్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు సుధాకర్ యాదవ్, చంద్రు నాయక్, రమణ, రామకృష్ణ, ఉపేందర్, అంజి నాయుడు తదితరులు గ్రామానికి వెళ్ళి మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# బిసి రాష్ట్ర బంద్ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు శంకర్ యాదవ్




వికారాబాద్ /నగరనిజం: వికారాబాద్ జిల్లా బిసి బందులో వికారాబాద్ జిల్లా జేఏసీ ఏర్పడి బిసి నాయకులు కుల సంఘాలు వాణిజ్య వ్యాపార సంఘాలు కార్మికులు ఉద్యోగ సంఘాలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని వికారాబాద్ లో ఘనవిజయంగా హాజరై సక్సెస్ చేయడం జరిగింది అందులో భాగంగా జాతీయ నాయకుడు ఆర్ కృష్ణ అన్న ఆదేశాల మేరకు బందు విజయవంతంగా జరిగింది తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు వీరి రామచందర్ యాదవ్ బంద్ కు మద్దతు తెలిపడం జరిగింది వికారాబాద్ జిల్లా బీసీ నాయకులు కాపు మధుకర్ బోండాల శ్రీనివాస్ వికారాబాద్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కృష్ణ యాదగిరి యాదవ్ శ్రీశైలం యాదవ్ సుధాకర్ యాదవ్ కొంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎనికె పల్లి మాజీ సర్పంచ్ దయాకర్ ముదిరాజ్ మరియు వికారాబాద్ జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు శంకర్ యాదవ్ అధ్యక్షత వహించి బందులో ఎంతో కష్టపడి బైక్ ర్యాలీ మరియు వీధిలు వీధిలో కలియతిరిగి బంద్ పాటించడం జరిగింది బస్సులు స్కూల్లో కాలేజీలో ప్రైవేటు సంస్థలను అన్ని మూసివేసి అందులో పాటించడం జరిగింది

# వర్కట్‌పల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ట్రాక్టర్ ట్రాలీ కిందపడి ఏఎన్ఎం సుజాత మృతి**

**కుమారుడు తీవ్రంగా గాయాలు**







వలిగొండ, అక్టోబర్ 18 (నగర నిజం):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వర్కట్‌పల్లి గ్రామ సమీపంలో శనివారం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఏఎన్ఎం సుజాత దుర్మరణం చెందారు.వివరాల ప్రకారం, వర్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగారం సబ్‌సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సుజాత శనివారం గొల్లెపల్లి, బోరిగడ్డ ప్రాంతాల్లో నిధులు పూర్తి చేసుకుని కేంద్రానికి తిరిగి వచ్చారు. అనంతరం తన కుమారునితో కలిసి స్వగృహం వెళ్తుండగా రాములవారి గుడి సమీపంలో ఆమె స్కూటీపై వెళ్తున్నప్పుడు వేగంగా వచ్చిన ట్రాక్టర్ ట్రాలీ కిందపడి అక్కడికక్కడే మృతిచెందారు.ఈ ప్రమాదంలో ఆమె కుమారునికి కాలు విరగడంతో గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు.మృతురాలి మృతదేహాన్ని చూసి వర్కట్‌పల్లి ప్రజలు కన్నీరు మున్నిరగా విలపించారు. గ్రామం మొత్తం విషాద వాతావరణంలో మునిగిపోయింది.

# కొల్లాపూర్‌లో ఎంబీఏ స్పాట్ అడ్మిషన్లు

**-కొల్లాపూర్ పీజీ సెంటర్ ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్.**






కొల్లాపూర్ అక్టోబరు 18 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ సెంటర్ కొల్లాపూర్ లో ఎంబీఏ లోని మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్స్ ఈ నెల 21 వరకు తీసుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్కు పోలోనియస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ కావాలనే విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్ లు ఒక సెట్ జిరాక్స్ ఒరిజినల్ టీసీ తీసుకురావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9908740482 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. కొల్లాపూర్ ప్రాంత ప్రజలు అదేవిధంగా ఉమ్మడి పాలమూరు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రాష్ట్రంలో బీసీ సమాజం ఐక్యంగా ఉండాలి బీసీ సమాజానికి బిఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుంది

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోల చంద్రయ్య,**





మహేశ్వరం, అక్టోబర్ 18, (నగరనిజం) :రాష్ట్రవ్యాప్తంగా బీసీ బంద్ కు మహేశ్వరం మండల కేంద్రంలో విశేష స్పందన లభించింది. బంద్ లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోల చంద్రయ్య ఆధ్వర్యంలో స్థానిక నేతలు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి దుకాణాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు సైతం మూసివేయించేశారు.బీసీ హక్కుల పరిరక్షణ, రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నాయకులు నినాదాలు చేశారు. బంద్ సందర్భంగా రహదారులపై బీఆర్ఎస్ కార్యకర్తలు బీభత్సంగా నినాదాలు చేస్తూ బీసీ సమాజం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కర్రోల చంద్రయ్య మాట్లాడుతూ బీసీ వర్గాలు ఈ రాష్ట్ర అభివృద్ధికి కీలక భూమిక పోషిస్తున్నప్పటికీ, ప్రభుత్వాలు వారి హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. బీసీ లకు సమాన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం తప్పనిసరని పేర్కొన్నారు.బంద్ కారణంగా మహేశ్వరం మండల కేంద్రంలో వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు మూసివేయబడ్డాయి. ఎట్టకేలకు బంద్ మొత్తం ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వర్కల యాదగిరి గౌడ్ మునగపాటి నవీన్ దుడ్డు కృష్ణ యాదవ్ కాడెమోని ప్రభాకర్, కర్నాటి మనోహర్, ఆదిల్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలి

**నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్..**

**పెద్ద శంకరంపేట బీసీ బంద్ విజయవంతం...**



మెదక్ బ్యూరో /నగర నిజం: మేమంతా మాకెంత అనే నినాదం తో బి సి కుల సంఘాలు గళం విప్పి తమ హక్కుల కోసం పోరాటాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ సంఘాల పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా పెద్ద శంకరంపేట మండలం బంద్ విజయవంతం అయింది.. ఈ సందర్భంగా నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్ వివిధ పార్టీల బీసీ సంఘం జే ఏ సి నాయకులు జంగం శ్రీనివాస్, రాయిని మధుసూదన్, బండల శ్రావణ్ కుమార్, ఆధ్వర్యంలో విద్యాసంస్థలు ప్రవేట్ దుకాణాలు మూసి వేయించి బీసీ బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా కల్పించాలని డిమాండ్ చేశారు.. జనాభాలో అగ్రభాగాలు ఉన్న బీసీలకు ఎన్నో ఏళ్లుగా అన్యాయం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి బీసీలకు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పేట తహసిల్దారుకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కాంగ్రెస్ వివిధ బి సి కుల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పూడూరు మండల్ మన్నెగూడలో బిసి బంద్ కార్యక్రమం









వికారాబాద్ జిల్లా పూడూరు మండల్ మన్నెగూడలో బీజాపూర్ హైవే రోడ్డుపైన బిసి నాయకులు భారీ ఎత్తున బందుకు హాజరై విజయవంతం చేశారు అందులో పూడూర్ మండల్ బిసి నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ మాజీ ఎంపీపీ మల్లేష్ కల్లపల్లి మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ వెంకట దాస్ బీసీ నాయకులు రామ్ గోపాల్ ప్రవీణ్ రమేష్ అజీమ్ పటేల్ కండ్లపల్లి శ్రీశైలం భాస్కర్ యాదవ్ నరేష్ మల్లేష్ ప్రతి గ్రామం నుంచి బిసి నాయకులు హాజరు కావడం జరిగింది జాతీయ బిసి నాయకులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు బందుకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు వేరే రామ చందర్ యాదవ్ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు శంకర్ యాదవ్ పాల్గొనడం జరిగింది ప్రతి బిసి నాయకుడు 42% సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని తెలపడం జరిగింది బిసి అంశం గురించి హక్కుల గురించి బిసి నాయకుల రాజకీయాల భవిష్యత్తు గురించి ఎప్పుడు పిలుపు అందిన మేము మద్దతు తెలుపుతామని ప్రతి విలేజ్ నుంచి జరు కావడం జరిగింది

# సాతంరాయి వద్ద బీటీ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

**రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచన**

**20 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం పనులు**



రాజేంద్రనగర్, అక్టోబర్ 18(నగరనిజం ప్రతినిధి):రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి తీరాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే సహించేది లేదన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సాతంరాయి 2వ వార్డు పరిధిలో 20 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణం పనులు శనివారం నాడు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ బీటీ రోడ్డు నిర్మాణం పనులను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నరేందర్..... 20 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో 360 మీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. బీటీ రోడ్డు నిర్మాణం పనుల్లో ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో అవకతవకలను సహించేది లేదన్నారు.

# తాండూర్‌లో బీసీ బంద్ సక్సెస్

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే..**

**అన్ని పార్టీల సంపూర్ణ మద్దతు**





నగర నిజం తాండూర్ ప్రతినిధి అక్టోబర్ 18 :బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బంద్ లో భాగంగా.. వికారాబాద్ జిల్లా తాండూర్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని పార్టీలు కలిసి శనివారం రోజు బంద్ లో పాల్గొని సక్సెస్ ఫుల్ గా నిర్వహించారు. బీసీ జేఏసీ నాయకులు కందుకూరి రాజ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ బంద్ కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం,వివిధ రాజకీయ పార్టీలు అనుబంధ సంఘాల నాయకులు, కుల సంఘాలు ఈ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా తాండూర్ లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, దారాసింగ్, బిసి నేత కందుకూరి రాజ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజుగౌడ్, శుభప్రద్ పటేల్, బీజేపీ నేత రమేష్ కుమార్, తదితర పార్టీల నాయకులు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల్లోనే కాకుండా విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేశారు. మరోవైపు..బంద్ తో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమైనాయి.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ధారాసింగ్, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, నాయకులు డా. సంపత్ కుమార్, బీసీ కమీషన్ మాజీ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, నాగారం మల్లేశం. సుదర్శన్ గౌడ్, టీజేఎస్ ఇంచార్జ్ సోమ శేఖర్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ ఫ్లోర్ లీడర్ లింగతల్లి రవికుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా చేగూరులో పాఠశాలల బంద్







షాద్నగర్ ప్రతినిధి అక్టోబర్ 18 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూరు: జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్టపరంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బందుకు మద్దతుగా, చేగూరు గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలలను మరియు ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలను ఈ రోజు మూసివేయించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం ఈ పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ బంద్‌లో ఎలికట్టే కృష్ణయ్య, మంకాల శ్రీశైలం, గారెల శ్రీను, మంగలి కుషి, వంశీ, మహేష్, నరేష్ లతో పాటు పలువురు గ్రామ యువకులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# బీసీల రాజకీయ హక్కుల కోసం బీసీ బంద్‌కి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

**బీజేపీ పాలన బీసీలకు వ్యతిరేకమని యువజన కాంగ్రెస్ నేతల విమర్శ**





వలిగొండ, అక్టోబర్ 18 (నగర నిజం):తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు బీసీల రాజకీయ అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నేతలు తెలిపారు.బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లు తమ చిత్తశుద్ధికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీసీ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్‌కు యువజన కాంగ్రెస్ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో జరిగిన బీసీ బంద్ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని వరుణ్ గౌడ్, బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, బత్తిని లింగయ్య, పలుసం సతీష్, మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, బాలగోని సత్యనారాయణ, కట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "బీజేపీ ప్రభుత్వం బీసీ వర్గాల రాజకీయ హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తోంది. బీసీలకు ప్రాతినిధ్యం ఇవ్వడంలో విఫలమై, వారిని పక్కన పెట్టే విధానాలు కొనసాగిస్తోంది. బీసీ లను బలపరచేది, హక్కులు కాపాడేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే" అని అన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై శంషాబాద్‌లో గళమెత్తిన గులాబీ దళం

**దండుగా కదిలి శంషాబాద్‌లో బంద్ పాటించిన గులాబీ నేతలు**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ కు వినతిపత్రం అందజేత**





రాజేంద్రనగర్, అక్టోబర్ 18(నగరనిజం ప్రతినిధి):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో గులాబీ పార్టీ నేతలు బంద్ పాటించారు. దండుగా కదిలిన గులాబీ నేతలు.... శంషాబాద్ లోని వీధి వీధిలో పర్యటిస్తూ వ్యాపార సముదాయాలను మూసివేయించారు. బీసీ రిజర్వేషన్లపై నినాదాలతో హోరెత్తించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ శనివారం నాడు తలపెట్టిన రాష్ట్ర బంద్ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో బీఆర్ఎస్ నేతలు బంద్ లో పాల్గొన్నారు. ఆ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు కొనమొల్ల శ్రీనివాస్, దిద్యాల జయమ్మ శ్రీనివాస్ (శంషాబాద్ మాజీ ఎంపీపీ), బూరుకుంట సతీష్ (మల్కారం సహకార బ్యాంక్ మాజీ చైర్మన్), మంచర్ల మమత శ్రీనివాస్ (నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్), పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ డి సత్యనారాయణ గౌడ్, చిన్న గండు రాజేందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, చిలకమర్రి పరంధాములు, రమేష్ రాథోడ్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, గుంటి చరణ్, మల్కారం రాజశేఖర్ గౌడ్, తదితర నేతలు శంషాబాద్ బంద్ లో పాల్గొన్నారు. శనివారం ఉదయం అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరిన గులాబీ దండు..ఆర్టీసీ బస్టాండ్, మధురానగర్, ఆర్ బి నగర్ తదితర ప్రాంతాల్లో నిరసన ప్రదర్శన నిర్వహిస్తూ వివిధ వ్యాపార సముదాయాలను మూసివేయించారు. బీసీలకు తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుండి మొదలైన బీఆర్ఎస్ నేతల ర్యాలీ శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయం వరకు కొనసాగింది. ఈ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ కు వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ నేతల ర్యాలీని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకై శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు నేతృత్వంలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

# బీసీ రిజర్వేషన్లను 42 శాతం వెంటనే అమలు చేయాలి




కూకట్పల్లి అక్టోబర్ 18,(నగర నిజం ప్రతినిధి) :బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలనీ, బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)సభ్యులు తొట్ల పరమేష్, కొహీర్ నాగరాజు, దాదే వెంకట్ తేళ్ల హరికృష్ణలు అన్నారు. తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ, శనివారం చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా, కేపీహెచ్ బీ రోడ్ నెంబర్ వన్, గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో, జీవో నెంబరు 9 ను విడుదల చేసి ఎన్నికలకు సిద్ధం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో బీసీ వర్గాల సంక్షేమం కోసం జర్నలిస్టులు ఫ్రంట్ లైన్‌లో పనిచేసి సాధించిన విజయాలు గుర్తించాలన్నారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ సాధనానికి కూడా ఇదే కృషి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ లు నవీన్, నామాల శ్రీధర్, శ్రీకాంత్, భాస్కర్ చారి, శ్రీకాంత్, గాదె లక్ష్మణ్ గౌడ్, కిషోర్ నరసింహ, శంకర్, గోపీ కురుమ చంద్రశేఖర్, రాము, హరి, వెంకటేష్ నాగరాజు , హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ బస్‌డిపో ఎదుట ఎమ్మెల్యే శంకర్ బైఠాయింపు

**షాద్ నగర్ లో తెల్లవారు జామున 4 గంటలకే బంద్**

**కాంగ్రెస్, సిపిఎం, సీపీఐ, బిసి జేఏసీ, బీసీ సేన, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆందోళన**

**42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు నిరసనగా బీసీ జేఏసీ పిలుపు**

**అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల మద్దతు**

**పలు విద్యా, వ్యాపార సంస్థల స్వచ్ఛంద మద్దతు**

**42 శాతం రిజర్వేషన్లు సాధించేదాకా ఉద్యమం**

**తెలంగాణ బీసీ బంద్**





షాద్నగర్ ప్రతినిధి అక్టోబర్ 18 నగర నిజం:రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ శనివారం తెలంగాణ బంద్ నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో కాంగ్రెస్ సిపిఎం సిపిఐ బిసి సెల్, ఎన్ ఎస్ యు ఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి, తదితర పార్టీలు ప్రజాసంఘాలు భారీ ఎత్తున మద్దతు పలికాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతోపాటు పలు ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. షాద్ నగర్ బస్ డిపో ఎదురుగా ఉదయం 3 గంటలకే చేరుకుని బస్సులు బయటికి రాకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు అడ్డుకున్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఎత్తున నినాదాలు తెలియజేశారు. విద్యాసంస్థలు, వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని బీసీ జేఏసీ కోరడంతో ఆయా వర్గాలు కూడా సానుకూలత వ్యక్తం చేశాయి. కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలు, విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి. కాగా, బంద్‌కు టీజీఎస‌ఆర్టీసీ కూడా మద్దతు తెలపాలని బీసీ సంఘాలు కోరాయి. దీనిపై ఆర్టీసీ కార్మిక సంఘాలు కూడా కొంతమేర సుముఖత వ్యక్తం చేశాయి. అయితే ఉదయం బంద్‌లో పాల్గొని, తీవ్రత తగ్గిన తరువాత బస్సులు నడపాలని ఆర్టీసీ సంఘాలు నిర్ణయించాయి. కాగా, బీసీల బంద్‌కు అధికార కాంగ్రెస్ పూర్తి మద్దతునిస్తున్నట్టు ప్రకటించింది. ఆ ప్రకారంగా వారి ముందుండి ఉద్యమాన్ని నడిపేందుకు సిద్ధమయ్యారు. బీసీలకు రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసేది లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలంతా బంద్‌లో పాల్గొని విజేత నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొత్తూరు మండలం మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జే సుదర్శన్ గౌడ్, నరసింహ యాదవ్, హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచులు రజినిత వీరేందర్ గౌడ్, అంబటి ప్రభాకర్, కొమ్ము కృష్ణ, కావలి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల బుచ్చయ్య, నవపేట్ రవీందర్ గౌడ్, మంకాల శ్రీశైలం, ఎం యాదగిరి గౌడ్, ఎం భాస్కర్ గౌడ్, ఆవుల శివశంకర్, గుండాల సాములయ్య, ముబారక్, గుండాల వేణుగోపాల్, బుగ్గ సాలయ్య, జింకల జంగయ్య, తేజేశ్వర్, రవితేజ, గునుగుర్తి రాజశేఖర్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు వివిధ మండల అధ్యక్షులు యువజన అధ్యక్షులు తదితరులు పాల్గొన్నాయి.




ఘట్కేసర్ అక్టోబర్ 18 (నగర నిజం ప్రతినిధి) : తెలంగాణ లో బీసీ బంద్‌కు మద్దతుగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి తో కలసి అవుశాపూర్ గ్రామ బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు కాసుల వెంకటేష్ గౌడ్, చిలుకమారి మహేష్ ఆధ్వర్యంలో అవుషాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నీ, దుకాణాసముదాయాలను బంద్ చేయించడం జరిగింది.

# ఘట్కేసర్ మున్సిపాలిటీలో బంద్







ఘట్కేసర్ అక్టోబర్ 18 (నగర నిజం) ఘట్కేసర్ మున్సిపాలిటీలో బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త బంద్ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీలో మండల బీసీ సంఘం అధ్యక్షులు సంజీవ ముదిరాజ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు బందులో పాల్గొని వ్యాపార వాణిజ్య సముదాయాలు పాఠశాలలు. అత్యవసర సేవలు అయినా వైద్యశాలలు మెడికల్ షాపులు మినహా అన్ని సంపూర్ణంగా బంద్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ,బిజెపి పార్టీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, టిడిపి పార్టీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్,టీ. జె ఎస్ పార్టీ అధ్యక్షులు మారం లక్ష్మారెడ్డి, నాయకులు ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి ,సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్,డొంకిని బిక్షపతి గౌడ్,బీసీ సంఘం నాయకులు విజయకుమార్ ముదిరాజ్ ,సహకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ , మాజీ కౌన్సిలర్లు బండారి ఆంజనేయులు గౌడ్ ,షేక్ జహంగీర్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సారా మురళి గౌడ్ ,వరికుప్పల లింగస్వామి ,బొక్క విష్ణువర్ధన్ రెడ్డి , మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ రావు,దీకొండ రఘు ,కొర్రెముల మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ,ప్రతాప్ సింగారం సర్పంచ్ శివ,బొక్క కృష్ణారెడ్డి, బొంత సుధాకర్, మందాడి శ్రీనివాస్ రెడ్డి, రామోజీ , కరుణాకర్,దేశం బాలరాజు ,అభిమన్య గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, ఎండి నజీర్ ,నాగరాజు గౌడ్,బర్ల రాములు ముదిరాజ్ , రాజా చారి ,శ్రీశైలం ముదిరాజ్ ,భానుక నవీన్. బిజిలి సదానందం, రోడ్ల యాదగిరి,లక్ష్మయ్య , పొట్ల చెరువు శరత్ ,భోగ అర్జున్ , బబ్బురి శ్రీనివాస్ గౌడ్,ముత్యం రెడ్డి ,ఎదగని శ్రీరాములు ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఎండి సిరాజ్ .బిఆర్ఎస్ పార్టీ. బిజెపి పార్టీ. తెలుగుదేశం పార్టీ. కోదండరాం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బషీరాబాద్‌లో బీసీ రిజర్వేషన్ సాధనకై పార్టీలకు అతీతంగా నిర్వహించిన బంద్ సక్సెస్

**బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాల్సిందే**



నగర నిజం తాండూర్ ప్రతినిధి అక్టోబర్ 18 :వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా, వివేకానంద కుడాలి దగ్గర బిసి జెఎసి నాయకులు నిర్వహించిన బీసీ రిజర్వేషన్ సాధన కొరకై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బంద్ లో పాల్గొని, సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. రాజకీయ నాయకులు ప్రజాపతినిధులు బీసీల జనాభా పరంగా బీసీలకు 42% రిజర్వేషన్స్ ను రాజకీయంగా, విద్యపరంగా, ఉద్యోగపరంగా కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది.కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్స్ సాధనకై మాటలు చెప్పడం కాదు, ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా కులగణన చేసి చూపించి తెలంగాణ రాష్టాన్ని దేశానికే ఆదర్శంగా చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదని మనమందరం గ్రహించాలి.రాహుల్ గాంధీ ఇచ్చిన నినాదం ఎవరి వాట వారికీ అనేది ఓ వరంఅందరూ కలిసిరండి, బీసీ రిజర్వేషన్ల కోసం న్యాయపరంగా పోరాటం చేద్దాం.ఎవరి స్వార్థ ప్రయోజనం కోసం వారు ఆలోచించడం కాదు, బీసీ రిజర్వేషన్స్ కోసం నాయకులంతా పార్టీలకు అతీతంగా కృషి చేయాలి.జనభాలో సగభాగం ఉన్న బీసీలకు న్యాయం జరగాలంటే రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కేంద్రంలో ఉన్న బిజేపి పార్టీపై మనందరం ఒత్తిడి తేవాలి.ఇప్పటికే ప్రకటించిన స్థానిక సంస్థల రిజర్వేషన్లో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పరదర్శకంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సిములు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మన్ రావు, ఏఎంసి డైరెక్టర్లు మునీర్,కే నరేష్, రాము నాయక్, మాజీ ఎంపిటిసి నరేష్, మాజీ ఎంపిటిసి ఉల్లాప్ప, సాయిలు గౌడ్, పవన్ ఠాగూర్, మాజీ వార్డ్ నెంబర్ సిద్దు, నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బంద్‌కు మద్దతుగా న్యాయవాదుల బైక్ ర్యాలీ




ఎల్ బి నగర్, అక్టోబర్ 18,(నగర నిజం) బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుకు మద్దతుగా బీసీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున న్యాయవాదులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎల్‌బీ నగర్ చౌరస్తా వరకు బైక్‌లపై ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం, మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి, బీసీ వ్యతిరేకులకు మంచి బుద్ధి ప్రసాదించమని ప్రార్థించారు. అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ దుగుంట్ల శ్రీధర్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు నాటకాలు ఆపి 42 శాతం బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాక్షేత్రంలో బీసీ వ్యతిరేకులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దేవరాజు గౌడ్, అనురాగ్, విజయేందర్, రాకేష్, మల్లేష్, బీసీ నాయకులు శేఖర్, రమేష్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మండలంలో బంద్ ప్రశాంతం

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుకుంటున్న బిజెపి వైఖరిని ఖండించండి, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్రీలత సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కె శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్లు**



షాద్నగర్ ప్రతినిధి అక్టోబర్ 18 నగర నిజం : కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం బంద్ సందర్భంగా కాంగ్రెస్, బిజెపి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో , రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, కొత్తూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, మాధవి గోపాల్ గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగూర్ గ్రామం మాజీ సింగిల్విండో చైర్మన్ మామిళ్ల విట్టల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా అడ్డుకుంటున్న బీజేపీ వైఖరికి నిరసనగా బిసి సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ మద్దతుగా మండల కేంద్రంలో ప్రశాంతంగా బంద్ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో బ్యాంక్ ముందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాట్లాడుతూ...బీసీలకు రిజర్వేషన్లు కు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ మొండి వైఖరిని ఖండించాలన్నారు. ఒకవైపు రిజర్వేషన్లకు అడ్డుపడుతూ మరోవైపు బీసీ సంఘాలు ఇచ్చిన బందుకు మద్దతు ప్రకటించడం ద్వంద వైఖరిని ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బిజెపికి నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంటే లోకసభలో బీసీలకు 42% చట్టం తీసుకొచ్చి 9వ షెడ్యూల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంల టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండే కృష్ణ యాదవ్, కొత్తూరు టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు కడాల శ్రీశైలం, కొత్తూరు మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, కొత్తూరు మండల్ మాజీ సర్పంచులు కాట్న రాజు, రమేష్, సుధాకర్ గౌడ్, వడ్డే తులసమ్మ బాలయ్య, మాజీ గ్రంథాలయం డైరెక్టర్ రాములు గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాదారం పరంధాములు గౌడ్, కొండారెడ్డి విష్ణుమూర్తి, వేణు ముదిరాజ్, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, రవి నాయక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ బంద్‌లో భాగంగా బీసీ ద్రోహుల దిష్టిబొమ్మ దహనం



ఎల్.బీ.నగర్, అక్టోబర్ 18, (నగర నిజం): బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు, పార్టీ రాష్ట్ర నాయకుడు కోట్ల వాసుదేవ్ ఆధ్వర్యంలో ఎల్.బీ.నగర్ నియోజకవర్గంలోని హస్తినాపురం క్రాస్‌రోడ్డు వద్ద బీసీలకు ద్రోహం చేసిన నరేంద్ర మోడీ, రామచంద్రరావు, రేవంత్ రెడ్డి, జానారెడ్డి, కెసిఆర్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కోట్ల వాసుదేవ్ మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం ప్రారంభమైన ఉద్యమాన్ని అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్న వారిని ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బీసీలకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొంగు వెంకటేష్ గౌడ్, బీమగోని మహేష్ గౌడ్, అంజన్ కుమార్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్

## రాష్ట్ర బంద్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శివ ప్రకాష్





ఎల్ బి నగర్, అక్టోబర్ 18, (నగర నిజం) తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఎల్‌బీ నగర్‌లో బంద్‌కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధనకు అందరూ ఏకమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు గుజ్జ సత్యం, రాష్ట్ర కార్మిక శాఖ సంక్షోభం సభ్యులు ఎన్.ఎస్. చారి, యాదవ్ హక్కుల పోరాట సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రవి యాదవ్, రఘురామ్ నేత, పాండురంగ చారి, వెంకటేష్, అలాగే బీసీ అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్

## ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద బైఠాయించిన పల్లె రవికుమార్ గౌడ్, బీసీ నేతలు





హైదరాబాద్, అక్టోబర్18, (నగర నిజం) తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాష్ట్రవ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వి. శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ తదితరులతో కలిసి రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బంద్‌లో పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి బంద్‌కు సంపూర్ణ మద్ధతు తెలిపిన బిసి జెఏసి నాయకులు



రామన్నపేట (నగర నిజం)అక్టోబర్ 19 యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో రోడ్ మీద ధర్నాతో, బైటాయించి (బిసి లకు )స్థానిక సంస్థల ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ, రాజకీయలోబిసిలకు,అవకాశాలు పెరగాలని బిసి కుల గణన నిర్వహించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి అని బిసి జెఏసి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు,అలాగేగ్రామంలో విద్యాసంస్థలలో కూడా నిరసన తెలిపి బంద్ చేయడం జరిగింది,ఇట్టి ధర్నా నిరసనకార్యక్రమంలో,పాల్గొన్నరామన్నపేట మండల మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనర్సయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం మాజీఉపసర్పంచ్ గర్ధాసు సురేష్,టిఆర్‌పి బిసి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత యువత కార్యక్రమం



రామన్నపేట(నగర నిజం) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మునిపంపులలో పొగాకు వాడకం వల్లక్యాన్సర్ ముఖ్యంగా నోటి క్యాన్సర్,ఊపిరితిత్తుల క్యాన్సర్,గొంతుక్యాన్సర్,హృద్రోగాలు గుండెపోటు,రక్తపోటుశ్వాస సంబంధిత వ్యాధులుసంభవించే ప్రమాదంఉన్నదని,విద్యార్థులకుతెలియజేశారు.ఈకార్యక్రమంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించి ఉత్తమప్రతిభ కనబర్చిన విద్యార్థులకుముగ్గురికిబహుమతులుప్రధానంచేయబడటంజరిగింది,తదనంతరం విద్యార్థులచే పొగాకు రహిత యువత నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ,గోపాల్,స్వామి పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం గౌసియా,స్వరూప,ఆశ,లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

# దివినుండి భువికేగిన ధరణీమాత

**ధరణీమాత శివైక్యం తో మూగబోయిన ధర్మగిరి క్షేత్రం**

**ధరణి మాత పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు వివిధ రాజకీయపక్షాల నేతలు**

**శంషాబాద్ ప్రాంతాల్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమించిన ధర్మగిరి క్షేత్రం వ్యవస్థాపకురాలు ధరణి మాత శివైక్యం**

**మూగబోయిన ధర్మగిరి క్షేత్రం**

**ధరణి మాత పార్థివ దేహానికి ఘనంగా నివాళి అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు పలువురు నేతలు**













రాజేంద్రనగర్, అక్టోబర్ 18(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ప్రాంతాన్ని ఓ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమించిన ధర్మగిరి క్షేత్రం వ్యవస్థాపకురాలు ధరణీమాత శివైక్యం పొందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ధరణీమాత.... శనివారం ఉదయం తుది శ్వాస విడిచారు.ధరణీమాత శివైక్యం పొందడంతో శంషాబాద్ లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయ క్షేత్రం మూగబోయింది. ధరణీమాత కృషి ఫలితంగా బాబా భక్తులుగా మారిన వందలాదిమంది కంటతడి పెట్టారు.మరోవైపు ధరణీమాత శివైక్యం పట్ల రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో పాటు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా ధర్మగిరి క్షేత్రాన్ని సందర్శించి ధరణీమాత భౌతికకాయానికి ఘనంగా నివాళి అర్పించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన దివంగత ధరణీమాత ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తూ 1990 లో రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో పాదం మోపారు. అప్పట్లో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి వెళ్లే రహదారిలో దట్టమైన అటవీ ప్రాంతంగా ఉండే కొండ ప్రాంతాన్ని సందర్శించారు ధరణీమాత. ఈ నేపథ్యంలో అక్కడ కొంత భూమిని సేకరించిన ఆమె ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. దానికి ధర్మగిరి క్షేత్రం గా నామకరణం చేసిన ధరణీమాత..... లక్ష్య సాధన వైపు వడివడిగా అడుగులు వేశారు. ఈ మేరకు1992 లో ఎత్తైన కొండపై ధర్మగిరి క్షేత్రానికి అంకురార్పణ చేసిన ఆమె.... రెండేళ్లలో ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా శివలింగం ఆకారంలో ఇక్కడ సాయిబాబా ఆలయాన్ని నిర్మించారు ధరణీమాత. ఈ మేరకు ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో అప్పట్లో జైపూర్ ను సందర్శించిన ధరణీమాత.....శిల్పులను సంప్రదించి పాలరాతితో అద్భుతంగా ధర్మసాయి విగ్రహాన్ని చెక్కించారు. విగ్రహం తహరి పూర్తయ్యాక 1994 లో అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నర్ గా ఉన్న దివంగత కృష్ణ కాంత్ చేతుల మీదుగా ధర్మగిరి క్షేత్రంలో అత్యంత వైభవంగా సాయిబాబా విగ్రహాన్ని ప్రతిష్టించారు ఆమె. దీంతో శంషాబాద్ ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లింది. 1994-95 నుండి 1998 వరకు ధర్మగిరి క్షేత్రం దేశంలోని ప్రధాన ఆలయాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. అప్పట్లో ధర్మగిరి సాయిబాబా ఆలయాన్ని సందర్శించడానికి.....ధరణీమాత దర్శనం పొందడానికి వేలాది సంఖ్యలో ధర్మగిరి క్షేత్రానికి క్యూ కట్టేవారు. గురువారం వచ్చిందంటే చాలు సాయి భక్తులతో శంషాబాద్ సందడిగా ఉండేది. ధర్మగిరి క్షేత్రానికి భక్తులు పోటెత్తడంతో ప్రభుత్వమే దిగివచ్చి హైదరాబాద్ లోని ప్రధాన ప్రాంతాలను నుంచి ధర్మగిరి క్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడిపేది. ధర్మగిరి క్షేత్రానికి భక్తులు వేలాదిగా తరలిరావడం.... శంషాబాద్ ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారడంతో వందలాది మంది యువత ప్యాసింజర్ ఆటోలను కొనుగోలు చేసి జీవనోపాధిని పొందారు. దివంగత మాజీ ఉపరాష్ట్రపతి కృష్ణ కాంత్ నుండి మొదలుకొని బిగ్ బీ అమితాబచ్చన్ వరకు వందలాది మంది ప్రముఖులు అప్పట్లో ధర్మగిరి క్షేత్రాన్ని సందర్శించారు అంటేనే ధరణీమాత చేసిన కృషి ఏ పాటితో ఇట్టే అర్థమవుతుంది. అయితే ధర్మగిరి సాయిబాబా క్షేత్రాన్ని నెలకొల్పడం ద్వారా శంషాబాద్ ప్రాంతాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దిన ధరణీమాత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆరోగ్యం విషమించడంతో ఆమె శనివారం తెల్లవారుజామున శివైక్యం పొందారు.

### ధరణీమాత కు నేతల నివాళి

ధరణీమాత శివైక్యం పొందిన నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ సర్పంచులు ఆర్ గణేష్ గుప్తా, రాచమల్ల సిద్దేశ్వర్, మల్కారం సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ బూరుకుంట సతీష్, శంషాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఆర్ రేఖ గణేష్ గుప్తా, మేకల వెంకటేష్ ముదిరాజ్, సినీ నటుడు, బుల్లితెర నటుడు నామా శివకుమార్ గుప్తా తదితర రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు ధర్మగిరి క్షేత్రాన్ని సందర్శించి ధరణీమాత పార్థివ దేహానికి ఘనంగా నివాళి అర్పించారు. ఈ మేరకు ధరణీమాత కుమారుడైన శివ సాయి దత్తు బప్పనాడు ను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

### మూగబోయిన ధర్మగిరి క్షేత్రం

ధరణీమాత శివైక్యం తో ధర్మగిరి క్షేత్రం ఒక్కసారిగా మూగబోయింది. ఆమె ఆకస్మిక మరణంతో బాబా భక్తులు కన్నీటితో నివాళి అర్పించారు.

### ధర్మగిరి క్షేత్రం లోనే ధరణీమాత సమాధి

ఈ నేపథ్యంలో శనివారం నాడు ధర్మగిరి క్షేత్రం సమీపం లోని తమ వ్యవసాయ క్షేత్రంలో ఆమె పార్తివ దేహాన్ని సమాధి చేశారు. ఈ మేరకు ఆమె కుమారుడైన శివ సాయి దత్తు బప్పనాడు చేతుల మీదుగా అంత్యక్రియల కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వర్మీకంపోస్ట్ యూనిట్ ప్రారంభం

## సుస్థిర వ్యవసాయానికి మరో అడుగు




రంగారెడ్డి, అక్టోబర్ 18, (నగర నిజం):స్వచ్ఛతను సంస్థాగతీకరించే లక్ష్యాలతో ఐసిఎఆర్–సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ ( ఐసిఎఆర్–క్రిడా) "స్పెషల్ క్యాంపెయిన్ 5.0" కార్యక్రమాన్ని అక్టోబర్ 2న ప్రారంభించింది. ఈ కార్యక్రమం అక్టోబర్ 31 వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో, రంగారెడ్డి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో కొత్తగా పునరుద్ధరించబడిన వర్మీకంపోస్ట్ యూనిట్‌ను అక్టోబర్ 17న ఐసిఎఆర్–క్రిడా డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సింగ్ ప్రారంభించారు.తాజాగా సిద్ధం చేసిన గుంటల్లో వానపాములను ప్రతీకాత్మకంగా వదిలిన అనంతరం ఆయన మాట్లాడుతూ, వర్మీకంపోస్టింగ్ పద్ధతి వ్యర్థాలను తగ్గించడంలో, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకమని అన్నారు. సేంద్రీయ వ్యర్థాలను విలువైన ఎరువుగా మార్చే ఈ ప్రక్రియ పర్యావరణ అనుకూలమైనదిగా, తక్కువ ఖర్చుతో కూడుకున్నదిగా వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.స్వచ్ఛతా మిషన్‌తో అనుసంధానమైన స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో కృషి విజ్ఞాన కేంద్రం బృందం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ యూనిట్ రైతులు, గ్రామీణ యువత, విస్తరణ సిబ్బందికి శాస్త్రీయ కంపోస్టింగ్ పద్ధతులను నేర్చుకోవడంలో మరియు సేంద్రీయ ఇన్‌పుట్ల వాడకాన్ని పెంపొందించడంలో ప్రదర్శన, శిక్షణా వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.కెవికె రంగారెడ్డి సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డాక్టర్ చంద్రకాంత్ ఎం. హెచ్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ యూనిట్ నాణ్యమైన కంపోస్ట్ ఉత్పత్తి చేయడంలోనే కాకుండా, విద్యార్థులు మరియు రైతులకు విద్యా వనరుగా కూడా ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్ర నిపుణుడు డాక్టర్ గౌతమ్ వీర్ చౌహాన్ పాల్గొనేవారికి వర్మీకంపోస్టింగ్ ప్రయోజనాలు, ప్రక్రియలపై అవగాహన సెషన్ నిర్వహించారు.కార్యక్రమంలో ఐసిఎఆర్–క్రిడా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పరిశుభ్రమైన, పచ్చని క్యాంపస్ సృష్టి దిశగా, పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో క్రిడా సంస్థ అంకితభావాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.





# మేమెంతో మాకు అంత రిజర్వేషన్ కావాలి

## పందుల వెంకటేష్ గౌడ్



గుర్రం గూడా/నగర నిజం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం గుర్రంగూడ అంబేద్కర్ విగ్రహం నుండి నాగార్జునసాగర్ హైవే రోడ్డు వరకు బైకులపై పెద్ద సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి జై బీసీ జై బీసీ అంటూ మేమెంతో మాకంత రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వం చట్టసభలో రిజర్వేషన్ కల్పించాలని నినాదాలు చేస్తూ గుర్రంగూడ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ప్రభాకర్ గౌడ్, మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పందుల వెంకట్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పందుల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కుల గణన జనగణన ప్రకారం 42 శాతం బీసీలకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. మా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా బీసీ రిజర్వేషన్ కి కట్టుబడి ఉన్నది. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు రాష్ట్రపతి ఆమోదం తెలిపి 9వ షెడ్యూల్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ వెంటనే ప్రవేశపెట్టాలని లేనియెడల రాబోయే రోజుల్లో బీసీ నాయకులు, కుల సంఘాలు, మిత్రపక్షాల నాయకులు, పెద్ద సంఖ్యలో రోడ్లపై కొచ్చి రాస్తారోకలు, తెలంగాణ ఉద్యమం కోసం ఏ విధంగా అయితే నిరసన తెలుపడం జరిగిందో అదే విధంగా రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, సాయికుమార్ ,ఆనంద్ గౌడ్,నాగభూషణ చారి, శ్రీనివాస్ గౌడ్,ఐలమ్మ , పుట్టగల భాస్కర్,శివ గౌడ్ ,నగేష్ ,శేఖర్ గౌడ్ ,వెంకట సత్యం, జంపల సాయి, వేణు,లక్ష్మీనారాయణ గౌడ్,కుమార్ గౌడ్,నరేష్ గౌడ్, మరియు బీసీ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# శ్రీ లక్ష్మీ గణపతి ఫైర్ వర్క్సులో మంచి డిస్కౌంట్లలో టపాసులు లభ్యం



ముసారంబాగ్/ నగర నిజం: ముసారంబాగ్ లోని మూన్ బీన్ ఎదురుగా పిల్లర్ నెంబర్ 1502 వద్ద షాప్ నంబర్ ఒకటిలో ప్రొప్రైటర్లు సాయి సంకీర్త్ రెడ్డి, నరేష్, తరుణ్ రెడ్డి, ధనరాజ్ రోహిత్, హర్షిత్ నేతృత్వంలో శ్రీ లక్ష్మి గణపతి ఫైర్ వర్క్స్ లో దివాళి సందర్భంగా మంచి డిస్కౌంట్లలో టపాసులు లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాలైన బ్రాండ్లు గల టపాసులు అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు పై 25% డిస్కౌంట్ ఉంటుందని అన్నారు. ఎవరైనా 5000 పైగా టపాసులు కొనుగోలు చేస్తే వారికి పది కిలోమీటర్ల పరిధిలోపు ఉచిత హోం డెలివరీ చేస్తామని అన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మీకు నచ్చిన టపాసులు కొనుగోలు చేయాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాల కొరకు 842 8058 423, 9949401542 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్‌గా కొత్తపల్లి జైపాల్‌రెడ్డి బాధ్యతల స్వీకారం



బాటసింగారం, అక్టోబర్ 18 (నగర నిజం):బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్‌గా కొత్తపల్లి జైపాల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా సహకార సంఘం అధికారి జారీ చేసిన ఉత్తర్వుల మేరకు శనివారం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని సొసైటీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో బాటసింగారం రైతు సేవా సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. రైతుల సమస్యలను సమీపంగా అర్థం చేసుకుని, సమయానుకూల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. సొసైటీ బ్యాంక్ ద్వారా రైతులకు మరింత మేలు జరిగే విధంగా పథకాలను అమలు చేస్తానని, విత్తనాలు, ఎరువులు, రుణాల పంపిణీ వంటి సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన హామీ ఇచ్చారు.రైతుల సంక్షేమమే తన ప్రాధాన్యం అని పేర్కొన్న జైపాల్‌రెడ్డి, సొసైటీకి సభ్యులైన ప్రతి రైతు అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి ఉత్పత్తి పెంపుతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. అందరి సహకారంతో రైతు సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, సొసైటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని జైపాల్‌రెడ్డి తెలిపారు.

# బండ్లగూడలోని మణికంఠ ఫైర్ వర్క్సులో మంచి నాణ్యత గల టపాసులు లభ్యం




నాగోల్ / నగర నిజం : నాగోల్ బండ్లగూడ ఎల్లమ్మ టెంపుల్ సమీపం జూడియో పక్కన దిలీప్ రెడ్డి, రామకృష్ణ, సందీప్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మణికంఠ ఫైర్ వర్క్స్ లో మంచి నాణ్యత గల టపాసులు లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాలైన బ్రాండ్లు గల టపాసులు అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. మొత్తం మావి 8 బ్రాంచ్ లు ఉన్నాయని అన్నారు. చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఇక్కడికి విచ్చేసి మీకు నచ్చిన టపాసులు కొనుగోలు చేయవలసిందిగా కోరారు. మరిన్ని వివరాల కొరకు 9440681512, 94416 56493 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# సంతోష్ యాదవ్ ఘనంగా జన్మదిన వేడుకలు




నగర నిజం, సికింద్రాబాద్, అక్టోబర్ 18:సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్ ఇందిరానగర్ కాలనీలో సంతోష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జన్మదిన వేడుకలకు నా తోటి స్నేహితులు హాజరయ్యి నన్ను ఆశీర్వదిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో దొమ్మాటి శివకుమార్, శ్రీనివాస్,ఆమెర్, నరేష్, ప్రీతం, జగదీష్,హమీద్, ప్రవీణ్,ఆరిఫ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి జైపాల్‌రెడ్డికి ఘన సన్మానం

## పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొత్తపల్లి సంతోష్‌రెడ్డి






బాటసింగారం, అక్టోబర్ 19, (నగర నిజం): బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్‌గా కొత్తపల్లి జైపాల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా సహకార సంఘం అధికారి జారీ చేసిన ఉత్తర్వుల మేరకు శనివారం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని సొసైటీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త చైర్మన్‌ను అభినందించారు. కొత్తపల్లి జైపాల్‌రెడ్డిని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొత్తపల్లి సంతోష్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్ జక్కుల ఐలేష్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెట్టిగారి సాయి కుమార్ గౌడ్, కాటం వినయ్ గౌడ్, శంకరి త్రిలోక్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య



అబ్దుల్లాపూర్‌మెట్ , అక్టోబర్,18 (నగరనిజం):రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లి గ్రామ పరిధిలో చెట్టుకు తాడు కట్టుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, సూర్యాపేట జిల్లా యెర్కారం గ్రామానికి చెందిన బొర్ర నరేష్ (22) హైదరాబాద్ షేక్‌పేట్ రాయిదుర్గం పరిధిలోని బిజెఆర్‌నగర్‌లో నివసిస్తూ కాలుష్య తనిఖీ వాహనంలో పనిచేస్తున్నాడు. సెప్టెంబర్ 29న ఉదయం ఫోన్‌లో తన అన్న బొర్ర నవీన్‌కు "దుబాయ్ వెళ్తున్నా, మూడు నెలలు తిరిగి రాను" అని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. తరువాత అతని ఫోన్ అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు సెప్టెంబర్ 30న రైదుర్గం పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు చేశారు.అక్టోబర్ 18న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు కవాడిపల్లి గ్రామం వద్ద చెట్టుకు తాడు కట్టుకుని ఉరివేసుకున్న యువకుడి మృతదేహం కనిపించిందని సమాచారం అందింది. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా, ఎరుపు టీషర్టు, తెల్ల నైట్‌పాంట్, నల్ల జతలు ధరించి ఉండగా పక్కన వన్‌ప్లస్ మొబైల్ ఫోన్ లభించింది. మృతుడు బొర్ర నరేష్‌గా గుర్తించారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బిసి బంద్ విజయవంతం వల్లెపు మాధవరావు




శేరిలింగంపల్లి /నగర నిజం ప్రతినిధి:శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ చిరాకు ఇంటర్నేషనల్ స్కూల్ నుండి ర్యాలీగా కొత్తగూడ సిగ్నల్ వరకు బీసీ నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.. కార్యక్రమాన్ని ఉద్దేశించి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి వల్లేపు మాధవరావు మాట్లాడుతూ ...రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42% రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. రిజర్వేషన్ అమలు కాకుండా గవర్నర్ మరియు రాష్ట్రపతి సహకరించాలని మరియు కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని పెద్దలు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు శనివారం రాష్ట్ర బంద్ కార్యక్రమంలో భాగంగా తెరిసి ఉన్న షాపులను షట్టర్లు ను షాపులను బందు చేయించడం జరిగింది అని అన్నారు. బీసీలను అణిచివేత గురిచేయాలని ఓట్ల మిషన్గా బీసీలను అన్ని రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని అన్ని రాజకీయ పార్టీల మద్దతు బీసీలకు ఉండాలని. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలోపు బీసీ రిజర్వేషన్ అమలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు సహకరించి. కోర్టులో న్యాయం జరిగే విధంగా జడ్జిమెంట్ ఉండాలని మాధవరావు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్. బీసీ సంఘం సీనియర్ నాయకులు శివకుమార్. సీనియర్ నాయకుడు తిరుపతి యాదవ్ .హఫీజ్ పెట్ బీసీ సంఘం అధ్యక్షులు నాయుడు. కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్. ప్రసాద్ రావు. డాక్టర్ మల్లేష్.దుర్గారావు, శ్రీనివాసరావు. కొండల్ రావు. గోవింద్. నారాయణ మాధవరావు వెంకటేశ్వర్లు. ఖాదర్. మహమ్మద్ . వీరన్న. వేణు .రాజు తదితరులు పాల్గొన్నారు.




# మెగా సిటీ స్కూల్‌లో ఘనంగా దీపావళి వేడుకలు





హయత్‌నగర్, 19 అక్టోబర్ 2025, (నగర నిజం):హయత్‌నగర్‌లోని మెగా సిటీ స్కూల్‌లో దీపావళి వేడుకలను ఆనందభరితంగా, సాంస్కృతిక వైభవంతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ వేడుకలో స్కూల్ ప్రాంగణం రంగోలీలతో, అలంకరణలతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుబ్బా రెడ్డి, ప్రిన్సిపాల్ వరలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు, నృత్యాలతో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.దీపావళి పండుగ సంతోషం, ఐక్యత, చెడుపై మేలుకు చిహ్నమని, దీపాల వెలుగులు మన జీవితాల్లో జ్ఞానం, శాంతి, అభివృద్ధికి సంకేతమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.అదే విధంగా అక్టోబర్ 17వ తేదీ శుక్రవారం విద్యార్థుల కోసం క్లే దియా మేకింగ్ వర్క్‌షాప్‌ను కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులు స్వయంగా మట్టి దీపాలను తయారు చేస్తూ పండుగ ఉత్సాహాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో కళాత్మకతను ప్రోత్సహించడంతోపాటు పర్యావరణహితమైన పండుగలను జరుపుకోవాలనే సందేశాన్ని అందించారు.నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులలో సాంప్రదాయాల పట్ల గౌరవం, సృజనాత్మకత, సామాజిక బాధ్యతా భావం పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

